ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే...

చరిత్రలో ఎన్నడూ ఎరుగని
విప్లవాత్మక పాలన
2019-2023

అభివృద్ధి అంటే ఏమిటి?

ప్రపంచస్థాయి నిపుణులు అభివృద్ధిపై ఏం చెబుతున్నారంటే!

పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు, పల్లెలు స్వయంసమృద్ధి సాధిస్తేనే దేశం అభివృద్ధి చెందినట్టు

- మహాత్మా గాంధీజీ

జాతిపిత

మీరు సామాజిక స్వేచ్ఛను సాధించనంత కాలం, చట్టం ద్వారా ఏ స్వేచ్ఛను అందించినా ప్రయోజనం ఉండదు

- BR అంబేద్కర్

రాజ్యాంగ రూపకర్త

మహిళలకు సాధికారత కల్పించడం అనేది ఒక మంచి దేశాన్ని మరియు సుస్థిర సమాజాన్ని సృష్టించడానికి ఎంతో అవసరం

- ఏపీజే అబ్దుల్ కలాం

భారతదేశ 11వ రాష్ట్రపతి

మానవ వనరులపై పెట్టుబడి లేకుండా స్థిరమైన ఆర్థిక వృద్ధి కానీ, ప్రగతి కానీ సాధ్యం కాదు

- అమర్త్య సేన్

నోబెల్ గ్రహీత, ఆర్థికవేత్త

పేదల జీవనప్రమాణాలు మెరుగుపడాలంటే, మీరు వారి చేతికి నేరుగా డబ్బులు ఇవ్వండి. ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించాలంటే ఖర్చు చేయడమే ఏకైక మార్గం

- అభిజీత్ బెనర్జీ

నోబెల్ గ్రహీత, ఆర్థికవేత్త

మానవ వనరులపై పెట్టుబడితో ఆర్థిక వృద్ధి, సామాజిక విజయం, వ్యక్తిగతాభివృద్ధి అనే ఫలాలు అందుతాయి

- రఘురామ్ రాజన్

మాజీ RBI గవర్నర్

జగన్ ఎలాంటి అభివృద్ధి సిద్ధాంతాలతో పరిపాలన చేశారు?

మాట తప్పం
మడమ తిప్పం

నేను విన్నాను
నేను ఉన్నాను

అభివృద్ధి ఎంత ముఖ్యమో...
సంక్షేమం అంతే ముఖ్యం

తన తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని

01 పరిపాలనా వికేంద్రీకరణ

26 జిల్లాలను ఏర్పాటు చేసి సచివాలయం, వాలంటీర్ వ్యవస్థ ద్వారా మెరుగైన పాలన మరియు సేవలు అందించడం ద్వారా సమగ్ర అభివృద్ధి

02 సాంఘిక భద్రత

ప్రజలందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించే క్రమంలో పింఛన్లు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ఆర్థిక సాయం, ఆరోగ్య సంరక్షణ ద్వారా పేదలకు సహాయం

03 సంతృప్త విధానంలో సంక్షేమం

కులం, మతం, ప్రాంతం, లంచం, వివక్షకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ప్రయోజనాలు

04 మెరుగైన సేవలు అందించడం

సంక్షేమం అందించడంలో మధ్యవర్తులు, అవినీతి వంటివి తొలిగించి వాలంటీర్లు, డీబీటీ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజలకే సేవల పంపిణీ

05 సామాజిక న్యాయం

సామాజిక న్యాయం కేవలం నినాదం కాదు.. అది అమలు చేయాల్సిన విధానం. అందుకే సుపరిపాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పెద్దపీట

06 మహిళా సాధికారత

మహిళా సాధికారత ద్వారా ప్రతి కుటుంబ సాధికారతకు అత్యంత ప్రాముఖ్యత

జగన్ తనదైన ముద్రతో పాలనా సంస్కరణలు చేపట్టారు



జగన్ తన సిద్ధాంతాలను ఎలా అమలు చేస్తున్నారు?

నవరత్నాలు+
ఆంధ్రుల ప్రగతికి రథ చక్రాలు

* ఇక్కడ పేర్కొన్న డేటా ఆగస్టు 2023 వరకు

రైతు భరోసా

రైతులకు మద్దతుగా ప్రతి ఏటా రూ. 13,500 ఆర్థిక సహాయం

52 లక్షల మంది రైతులకు రూ. 31 వేల కోట్ల లబ్ధి

రైతు భరోసా కేంద్రాలు

విత్తనం నుంచి పంట అమ్మకం వరకు రైతులకు గ్రామస్థాయిలోనే సేవలు అందుబాటులోకి

రైతన్నల సంక్షేమం కోసం ఈ 4 ఏళ్లలో చేసిన వ్యయం రూ. 1,71,000 కోట్లు

ఉచిత పంటల బీమా

ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే పంట నష్టానికి రైతులకు ఉచిత పంటల బీమా

54 లక్షల మంది రైతులకు రూ. 7800 కోట్ల లబ్ధి

ఆరోగ్యశ్రీ

అర్హులైన 1.4 కోట్ల కుటుంబాలకు ఖర్చు లేకుండా ఉచిత వైద్య చికిత్స

27 లక్షల మంది పేషెంట్లకు రూ. 8800 కోట్ల విలువైన వైద్య సేవలు

ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్

వైద్యుల ద్వారా ప్రజల ఇంటి వద్దకే ఆరోగ్య సంరక్షణ సేవలు

1.9 కోట్ల మందికి సేవలు 10,037 విలేజ్ క్లినిక్‌లు, 542 UHCs ఏర్పాటు

నాడు నేడు ఆరోగ్యం

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక మౌలిక సదుపాయాలు

రూ. 16 వేల కోట్ల వ్యయంతో ప్రభుత్వ ఆస్పత్రుల రూపురేఖలు మార్పు

ఫీజు రీయింబర్స్‌మెంట్

విద్యాదీవెన, వసతిదీవెన
ద్వారా పూర్తి
ఫీజు రీయింబర్స్‌మెంట్

26 లక్షల మంది
విద్యార్థులకు
రూ. 15 వేల కోట్ల లబ్ధి

అమ్మ ఒడి

విద్యార్థులకు 75% హాజరు
ఉంటే ప్రతి ఏటా రూ. 15,000
ఆర్థిక సహాయం

44 లక్షల మంది
తల్లులకు
రూ. 26 వేల కోట్ల లబ్ధి

వైయస్ఆర్ ఆసరా

ఏప్రిల్ 11, 2019 వరకు SHG
గ్రూపులకు ఉన్న రూ. 25 వేల కోట్ల
రుణాల బకాయిలు చెల్లింపు

ఇప్పటికే 79 లక్షల SHG
అక్కచెల్లెమ్మలకు
రూ. 19 వేల కోట్ల లబ్ధి

వైయస్ఆర్ చేయూత

45-60 వయసున్న BC, SC, ST &
మైనారిటీ మహిళలకు ప్రతి
ఏటా రూ. 18,750 ఆర్థిక సాయం

26 లక్షల మంది
మహిళలకు రూ. 14 వేల
కోట్ల సహాయం

పెన్షన్ కానుక

వృద్ధులు, వితంతువులు,
వికలాంగులకు నెలకు
రూ. 3 వేల వరకు సహాయం

66 లక్షల మంది
పింఛనుదారులకు
రూ. 77 వేల కోట్ల లబ్ధి

ఇళ్ల నిర్మాణం

పేదలకు ఉచితంగా భూ
పట్టాలు పంపిణీ మరియు ఇళ్ల
నిర్మాణానికి ఆర్థిక సాయం

రూ. 75 వేల కోట్ల విలువైన
31 లక్షల ఇళ్ల పట్టాలు.
22 లక్షల ఇళ్ల నిర్మాణం

సచివాలయం, వాలంటీర్లు

పౌర సేవలు అన్నింటికీ ఒకే
చోట పరిష్కారం, మీ గడప
వద్దకే ప్రభుత్వ సేవలు

15 వేల సచివాలయాల
ఏర్పాటు, 2.6 లక్షల
వాలంటీర్ల నియామకం

జల యజ్ఞం

తాగు, సాగునీటి సరఫరా
కోసం ప్రాజెక్టులను చేపట్టడం,
ప్రాజెక్టులపై రూ. 32 వేల కోట్లు

ఇప్పటికే 1 లక్ష ఎకరాల
అదనపు ఆయకట్టు, 4 లక్షల
ఎకరాల స్థిరీకరణ

జగనన్న భూ హక్కు భూ రక్ష

సమగ్ర భూ రీ-సర్వే మరియు
యాజమాన్య డేటా
డిజిటలైజేషన్

17640 గ్రామాలు, 123
పట్టణ ప్రాంతాలు, 40230
జనావాసాల్లో భూ సర్వే

మద్య నియంత్రణ

విడతల వారీగా
మద్య నియంత్రణ

33% షాపులు తగ్గింపు, 43
వేల బెల్ట్ షాపులు, 4300
పర్మిట్ రూమ్స్ మూసివేత

మరో అంశానికి వెళ్లే ముందు, రాష్ట్రం గురించి మీకు ఎంత తెలుసో చూద్దాం!

01 2018-19లో రిజర్వ్ బ్యాంకు నివేదిక ప్రకారం, ఆర్థిక వృద్ధి రేటులో దేశంలో 22వ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్, 2021-22 రిపోర్టు ప్రకారం ఏ స్థానంలో ఉంది?

A. 1వ B. 7వ
C. 15వ D. 20వ

02 కేంద్ర ప్రభుత్వ నివేదిక ప్రకారం, 2018-19లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో ప్రతికూల వృద్ధి నమోదు చేసి దేశంలో 27వ స్థానంలో నిలిచింది. అయితే, 2021-22 లో ఆంధ్రప్రదేశ్ ర్యాంక్ ఎంత?

A. 20వ B. 22వ
C. 8వ D. 6వ

03 2019 నుంచి ఇప్పటి వరకు జగన్ ప్రభుత్వం పేదలకు ఎన్ని ఇళ్ల పట్టాలు ఇచ్చింది. అలాగే, పేదలకు ఎన్ని ఇళ్లు నిర్మిస్తోంది?

A. 31 లక్షల పట్టాలు, 22 లక్షల ఇళ్లు B. 8 లక్షల పట్టాలు, 7 లక్షల ఇళ్లు
C. 15 లక్షల పట్టాలు, 8 లక్షల ఇళ్లు D. 5 లక్షల పట్టాలు, 4 లక్షల ఇళ్లు

04 కేంద్ర ప్రభుత్వ నివేదిక ప్రకారం 2018-19లో పాఠశాలల నాణ్యతలో దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ 24వ స్థానంలో ఉండగా, 2021-22లో ఏ స్థానంలో ఉంది?

A. 7వ B. 12వ
C. 18వ D. 14వ

05 గత ప్రభుత్వంలో కొత్తగా ఒక్క మెడికల్ కాలేజీ రాలేదు. వైయస్ జగన్ అధికారంలోకి వచ్చాక క్రొత్తగా ఎన్ని మెడికల్ కాలేజీలను నిర్మిస్తున్నారు?

A. 5 B. 8
C. 12 D. 17

06 COVID-19 వ్యాక్సిన్ యొక్క మొదటి డోస్ డెలివరీలో దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ఏ ర్యాంక్‌ను సాధించింది?

A. 2వ B. 8వ
C. 11వ D. 15వ

07 జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న మౌలిక సదుపాయాలు, వీటిలో ఏది సరైనది?

A. 4 పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు B. 1 పోర్టు, 6 ఫిషింగ్ హార్బర్లు
C. 2 పోర్టులు, 4 ఫిషింగ్ హార్బర్లు D. 0 పోర్టులు, 2 ఫిషింగ్ హార్బర్లు

08 ఇప్పటికే 1.24 కోట్ల మంది మహిళలు దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నారు. యాప్‌లోని SOS కాల్ ఫీచర్ ద్వారా సహాయం పొందిన మహిళలు ఎంత మంది?

A. 30,369 B. 2,400
C. 9,600 D. 5,012

జవాబులు: (01 - A), (02 - D), (03 - A), (04 - A), (05 - D), (06 - A), (07 - A), (08 - A)



ఈ సిద్ధాంతాలను అమలుపరచడం ద్వారా జగన్ ప్రభుత్వం ఎలాంటి ప్రగతి సాధించింది?

ఆర్థిక వ్యవస్థ

తలసరి ఆదాయం



2018-19లో రాష్ట్ర తలసరి ఆదాయం దేశవ్యాప్తంగా 17వ స్థానంలో ఉండగా, జగన్ వచ్చాక 2022-23 నాటికి **9వ స్థానంలో** నిలిపారు

GSDP వృద్ధిరేటు

2018-19లో RBI నివేదిక ప్రకారం GSDP వృద్ధిరేటులో దేశంలో ఆంధ్రప్రదేశ్ 22వ స్థానంలో ఉంటే.. జగన్ ప్రభుత్వంలో **2021-22 నాటికి 1వ స్థానానికి** ఎగబాకింది



ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్

2019 - 2021 వరకు **ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్** ర్యాంకింగ్స్‌లో ఆంధ్రప్రదేశ్ వరుసగా **మొదటిస్థానంలో** నిలిచింది

అప్పులు



2014-19లో చంద్రబాబు హయాంలో ఆంధ్రప్రదేశ్ అప్పులు 169 శాతం పెరిగితే, జగన్ వచ్చాక **2019-23లో కేవలం 58 శాతానికే** పరిమితం చేశారు

GIS సదస్సు

13.5 లక్షల కోట్లు

6 లక్షల ఉద్యోగాలు

2023 GIS సదస్సులో రూ. **13.5 లక్షల కోట్ల** పెట్టుబడులతో రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా **6 లక్షల ఉద్యోగాల కల్పన** జరగనుంది

పారిశ్రామిక వృద్ధిరేటు

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వృద్ధిరేటు 2018-19లో 3.2 శాతం ఉండగా, 2021-22 నాటికి **12.8 శాతానికి** పెరిగింది. ర్యాంకింగ్స్‌లో దేశంలో 22వ స్థానం నుంచి **3వ స్థానానికి** ఎగబాకింది



పారిశ్రామిక రంగం

MSMEలు

2.5 లక్షల MSMEలు

16.5 లక్షల ఉద్యోగాలు

జగనన్న పాలనలో 2019 నుంచి ఇప్పటివరకు **2.5 లక్షల MSMEల** ద్వారా **16.5 లక్షల ఉద్యోగాలు** సృష్టించబడ్డాయి. ఇది గత ప్రభుత్వంతో పోలిస్తే **4 రెట్లు ఎక్కువ**

పరిశ్రమలు

- రూ.**67** వేల కోట్ల పెట్టుబడి
- **127** పెద్ద పరిశ్రమలు
- **85** వేల ఉద్యోగాలు

2019 నుంచి జగన్ అధికారంలోకి వచ్చిన నేటి వరకు రూ. 67 వేల కోట్ల పెట్టుబడితో 127 పెద్ద పరిశ్రమలు స్థాపించడం ద్వారా **85 వేల ఉద్యోగాలు** సృష్టించబడ్డాయి

భూ యాజమాన్య హక్కులు

20.27 లక్షల
రైతు కుటుంబాలు

35.18 లక్షల
ఎకరాలు

రాష్ట్రంలోని అసైన్డ్ భూములు, చుక్కల భూములు, ROFR పట్టాలు, కొత్తగా వ్యవసాయ అసైన్‌మెంట్ భూములు ఇలా అన్ని కలిపి **20.27 లక్షల రైతులకు 35.18 లక్షల ఎకరాలపై** భూ యాజమాన్య హక్కులు కల్పించారు

వడ్డీలేని రుణాలు, ఉచిత పంటల బీమా & ఇన్‌పుట్ సబ్సిడీ

54 లక్షల మంది రైతులకు **రూ. 7,802 కోట్ల** ఉచిత పంటల బీమాను అందించడంతో పాటు **74 లక్షల** రైతన్నలకు **రూ. 1,834 కోట్ల** వడ్డీ లేని రుణాలు అందించారు. ఏ సీజన్‌లో పంట నష్టం జరిగితే అదే సీజన్ ముగిసేలోగానే ఇన్‌పుట్ సబ్సిడీ ఇప్పటివరకు **రూ. 1965 కోట్లు**

54 లక్షల మంది

రూ. 7,802 కోట్లు

74 లక్షల మంది

రూ. 1834 కోట్లు

వ్యవసాయం

వ్యవసాయ వృద్ధిరేటు

6వ స్థానం



27వ స్థానం

2018-19లో ఆంధ్రప్రదేశ్ (-6.5 శాతం) ప్రతికూల వ్యవసాయ వృద్ధిరేటుని నమోదు చేస్తే, 2021-22లో **8.2 శాతం పెరుగుదల నమోదు** చేసి, ర్యాంకింగ్స్‌లో దేశంలోనే 27వ స్థానం నుంచి **6వ స్థానానికి** ఎగబాకింది

రైతు భరోసా

52 లక్షల
రైతన్నలు

31 వేల కోట్లు

మేనిఫెస్టోలో ప్రకటించిన రూ. 12,500 కంటే అధికంగా **రూ. 13,500** ప్రతి ఏటా క్రమం తప్పకుండా.. 2019 నుంచి ఇప్పటివరకు **52 లక్షల** మంది రైతులకు **రూ. 31 వేల కోట్లు** పెట్టుబడి సాయంగా అందించారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇచ్చిన ఏకైక ప్రభుత్వం

అమ్మ ఒడి

ప్రతి ఏటా
రూ. **15000**



44 లక్షల
మంది తల్లులు

ఈ పథకం కింద 75% హాజరు ఉన్న 1వ తరగతి నుంచి 12వ తరగతి చదివే పిల్లల తల్లుల ఖాతాలో ప్రతి ఏటా **రూ. 15,000** జమ చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా **84 లక్షల మంది విద్యార్థులు** లబ్ధి పొందారు

నాడు నేడు

గత చంద్రబాబు సర్కార్ బడులను నిర్లక్ష్యం చేస్తే, జగన్ నాడు నేడు ద్వారా **రూ. 16 వేల కోట్లతో** మౌలిక వసతుల కల్పనతో పాటు డిజిటల్ క్లాస్ రూమ్స్(IFP), విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్లెట్, గోరు ముద్ద, విద్యా కానుక ఇస్తున్నారు

16 వేల
కోట్లు

విద్య

క్యాంపస్ ఉద్యోగాలు

37 వేల
ఉద్యోగాలు

2018-19

1.2 లక్షల
ఉద్యోగాలు

2022-23

చంద్రబాబు హయాంలో 2018-19లో కేవలం 37 వేల మంది క్యాంపస్ ఉద్యోగాలకు ఎంపికైతే, జగనన్న వచ్చాక **2022-23 వరకు 1.2 లక్షల** మంది **క్యాంపస్ ఉద్యోగాలు** పొందారు

ఫీజు రీయింబర్స్‌మెంట్

రూ. **1778** కోట్లు

15 వేల కోట్లు

చంద్రబాబు రూ. 1778 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్ పెడితే, ఆ బకాయిలను కూడా చెల్లించి అదనంగా **15 వేల కోట్ల** వ్యయంతో విద్యాదీవెన, వసతిదీవెన మరియు విదేశీ విద్యాదీవెన వంటి పథకాలకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అందిస్తున్నారు

ఆరోగ్య శ్రీ

8.8 వేల కోట్లు

686 కోట్లు

PENDING

గతంలో ఉన్న 1059 ఆరోగ్య శ్రీ సేవలను జగనన్న **3257 కు పెంచి**, చంద్రబాబు పెండింగ్‌లో పెట్టిన రూ. 686 కోట్ల బకాయిలను పూర్తిగా చెల్లించి.. అదనంగా **రూ. 9.6 వేల కోట్లు** ఖర్చు చేసి... **434** కొత్త 108 అంబులెన్స్‌లు, **936** కొత్త 104 అంబులెన్స్‌లను అందుబాటులోకి తెచ్చారు

ఆరోగ్య ఆసరా

పేద, మధ్య తరగతి కుటుంబాల్లోని వ్యక్తులకు ఆపరేషన్ అనంతరం విశ్రాంతి సమయంలో భృతి కోసం ఏర్పాటు చేసిన ఈ పథకం ద్వారా ఇప్పటివరకు **రూ. 971 కోట్లు** వెచ్చించగా, **15.65 లక్షల మంది** లబ్ధి పొందారు

₹ 971 కోట్లు

ఆరోగ్యం

వైద్య సదుపాయాలు

17 కొత్త మెడికల్ కాలేజీలు

10 వేల YSR క్లినిక్‌లు

1126 PHCs

542 అర్బన్ హెల్త్ సెంటర్లు

జగనన్న హయాంలో 17 కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణంతో పాటు ప్రస్తుతం ఉన్న 11 మెడికల్ కాలేజీలు, జిల్లా & ఏరియా ఆస్పత్రులు, CHCలు, PHCల ఆధునీకరణ , 10 వేల YSR క్లినిక్‌లు, 542 UHCలు, ప్రతి మండలానికి రెండు PHCలు తెచ్చేందుకు **రూ. 16 వేల కోట్లు** ఖర్చు చేస్తున్నారు

ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం

1.9 కోట్ల మంది

14 రకాల పరీక్షలు

12 రకాల వైద్య సేవలు

105 రకాల మందులు

PHCలు, వైయస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల అనుసంధానంతో **12** రకాల వైద్య సేవలు, **14** రకాల పరీక్షలు, **105** రకాల మందులతో ఇంటి వద్దకే వైద్యాన్ని తీసుకువచ్చి, ఇప్పటికే **1.9 కోట్ల మందికి** సేవలు అందించారు

సంక్షేమానికి పెట్టుబడి

రూ. 4.05 లక్షల కోట్లు



జగనన్న అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో సంక్షేమానికి DBT ద్వారా 2.38 లక్షల కోట్లు Non DBT 1.67 లక్షల కోట్లు, ఇలా మొత్తం **రూ. 4.05 లక్షల కోట్లు** లబ్ధి అందించారు

పింఛన్లు

చంద్రబాబు దిగిపోవడానికి 6 నెలల ముందు వరకు ఇచ్చిన పింఛన్ కేవలం రూ. 1000, లబ్ధిదారులు 39 లక్షలు మాత్రమే. జగనన్న నెలకు ఇస్తున్నది రూ. 2750, జనవరి నుంచి ఇది **రూ. 3000** అవుతుంది. లబ్ధిదారులు **66 లక్షలు**. చంద్రబాబు నెలకు సగటున చేసిన ఖర్చు కంటే **4.5 రెట్లు** అధికంగా ఇస్తున్నారు



సామాజిక న్యాయం

ఇంటి వద్దకే సేవలు



గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు అవినీతి, దోపిడీకి పాల్పడితే.. **1.30 లక్షల గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులు.. 2.65 లక్షల గ్రామ/వార్డు వాలంటీర్లు 1.6 కోట్ల కుటుంబాలకు** నేరుగా వారి ఇంటివద్దకే సేవలందిస్తున్నారు

బడుగు, బలహీన వర్గాల సంక్షేమం

రూ. 2.58 లక్షల కోట్లు



చంద్రబాబు తన ఐదేళ్ల పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ & మైనార్టీల సంక్షేమ పథకాల కోసం కేవలం రూ. 20 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే, జగనన్న 4 ఏళ్లలోనే పదింతలు పెంచి **రూ. 2.58 లక్షల కోట్లు** ఖర్చు చేశారు

మహిళా సాధికారత

అక్కచెల్లెమ్మలకు
75%
సంక్షేమం, అభివృద్ధి

ఇంటికి దీపం ఇల్లాలే కాబట్టి, **75% ప్రభుత్వ సంక్షేమ పథకాల** ప్రయోజనాలను నేరుగా అక్కచెల్లెమ్మలకు అందిస్తూ ఆ కుటుంబాల సాధికారతకు తోడ్పాటు అందిస్తున్నారు

డ్వాక్రా సంఘాలు

ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా రుణాలను పూర్తిగా చెల్లిస్తూ, ఇప్పటికే మూడు విడతలలో వైయస్ఆర్ ఆసరా ద్వారా జగనన్న **19 వేల కోట్లతో 79 లక్షల డ్వాక్రా అక్కచెల్లెమ్మల** రుణాలను తిరిగి చెల్లించారు. సున్నా వడ్డీ ద్వారా **1.05 కోట్ల అక్కచెల్లెమ్మలు రూ. 4900 కోట్లు** లబ్ధి పొందారు



1.05
కోట్ల అక్కచెల్లెమ్మలు

24
వేల కోట్లు

మహిళా సాధికారత

మహిళల భద్రత



దిశ యాప్
1.24
కోట్ల మహిళలు
ఉపయోగిస్తున్నారు

మహిళల భద్రతను బాబు నిర్లక్ష్యం చేస్తే, జగనన్న దిశ యాప్‌ని తీసుకొచ్చారు. యాప్‌లోని SOS కాల్ ఫీచర్ ద్వారా 10 నిమిషాల్లోనే సహాయం పొందుతున్నారు. ఇప్పటికే **1.24 కోట్ల మంది** ఈ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకున్నారు

వైయస్ఆర్ చేయూత, కాపునేస్తం, EBC నేస్తం



34.36
లక్షల మహిళలు

17.4
వేల కోట్లు

45 నుంచి 60 ఏళ్ల లోపు ఉన్న **26 లక్షల** బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ అక్కచెల్లెమ్మలకు **ఏటా రూ. 18,750**, ఇప్పటికే **రూ. 14.1 వేల కోట్లు అందిస్తూ**, కాపు నేస్తం ద్వారా **3.57 లక్షల మందికి రూ. 2000 కోట్లు**, EBC నేస్తం ద్వారా **4.39 లక్షల మందికి రూ. 1250 కోట్ల లబ్ధి**

పోర్టులు, ఎయిర్ పోర్టులు

04	10	02
పోర్టులు	ఫిషింగ్ హార్బర్లు	ఎయిర్ పోర్టులు

పెట్టుబడులు ఆకర్షణలో భాగంగా జగనన్న వచ్చాక రాష్ట్రంలో **4** పోర్టులు, **10** ఫిషింగ్ హార్బర్లు, **2** ఎయిర్ పోర్టులను నిర్మిస్తున్నారు

పేదలందరికీ ఇళ్లు

చంద్రబాబు తన ఐదేళ్ల పాలనలో ఒక్క ఇంటి పట్టా కూడా ఇవ్వకుండా మోసం చేస్తే, జగనన్న పేదింటి అక్కచెల్లెమ్మల పేరు మీద **31 లక్షల ఇళ్ల పట్టాలు** ఇచ్చి, **22 లక్షల పక్కా ఇళ్లను** నిర్మిస్తున్నారు

31 లక్షల ఇళ్ల పట్టాలు

22 లక్షల పక్కా ఇళ్లు

మౌలిక సదుపాయాలు

రహదారులు

10,700 కి.మీ

17,230 కి.మీ

చంద్రబాబు పాలనలో రూ. 4400 కోట్లతో 10700 కిలోమీటర్ల రోడ్లు నిర్మిస్తే, జగనన్న **రూ. 7340 కోట్లతో 17230 కిలోమీటర్ల** మేర రోడ్లను నిర్మించారు

మౌలిక సదుపాయాలు

15K సచివాలయాలు	**10K** రైతు భరోసా కేంద్రాలు
10K విలేజ్ క్లినిక్‌లు	**542** అర్బన్ హెల్త్ సెంటర్లు

గ్రామ స్వరాజ్యం సాధించే క్రమంలో **15 వేల** సచివాలయాలు, **10,778** రైతు భరోసా కేంద్రాలు, **10,032** విలేజ్ క్లినిక్‌లు, **542** UHCలను ఏర్పాటు చేశారు

ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే...



99 శాతానికిపైగా హామీలు అమలు

మేనిఫెస్టోలోని 99 శాతానికిపైగా హామీలను గతంలో ఏ పార్టీ అయినా అమలు చేసిందా? మేనిఫెస్టోలో చెప్పినవన్నీ చేశామని ప్రతి ఇంటికీ వెళ్లి ధైర్యంగా చెబుతున్న ప్రభుత్వం మరొకటి ఉందా? ఒక నాయకుడి నిబద్ధతకు ఇంతకన్నా కొలమానం ఉంటుందా?

సంక్షేమానికి పెట్టుబడి

గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో నాలుగేళ్లలో అర్హులైన నిరుపేద ప్రజలకు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ. 4.05 లక్షల కోట్లు చేరాయా లేదా? ఇది మానవ వనరులపై, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంపై పెట్టుబడి. మానవ వనరుల అభివృద్ధి కంటే మించిన దూరదృష్టి ఉందా!

గ్రామ స్వరూపమే మారిపోయింది

స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లలో.. ఊళ్లో ఒక పంచాయతీ భవనం మాత్రమే ఉంటే.. నేడు గ్రామ సచివాలయం, విలేజ్ క్లినిక్, ఆర్బీకే, కార్పొరేట్ స్కూళ్లలా ఇంగ్లీష్ మీడియం చదువులు చెప్పే ప్రభుత్వ బడి.. ఇలా కోట్ల రూపాయల వ్యయంతో ప్రజలకు సేవలందిస్తున్న భవనాలతో గ్రామ స్వరూపమే మారిపోయింది. ఇది కదా అభివృద్ధి!

గడప వద్దకే సంక్షేమం

మన ఊళ్లోని గ్రామ సచివాలయ వ్యవస్థ కేంద్రంగా.. ప్రతి 50 ఇళ్లకు పనిచేస్తున్న వాలంటీర్ల ద్వారా.. ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన ప్రతి ఒక్కరి గడప ముంగిటికే వస్తున్నాయా లేదా? ప్రజారంజక పాలన అంటే ఇదే కదా!

పేదల కోసం ధర్మయుద్ధం

జగనన్న బటన్ నొక్కుతున్నది రాష్ట్ర ప్రజల బంగారు భవిత కోసం. రైతులకు, విద్యార్థులకు చేదోడుగా నిలిచేందుకు. బడుగు బలహీన వర్గాలకు స్వయం ఉపాధి మార్గాలు చూపి, వారి కాళ్ల పై వాళ్లను నిలబెట్టేందుకు. అక్కచెల్లెమ్మల ఆర్థిక స్వావలంబనకు. మరి, బటన్ నొక్కడంలో ముందుచూపు ఉందా లేదా?

అవినీతి లేదు.. అర్హతే ప్రామాణికం

కులం, మతం, పార్టీలు చూడకుండా.. లంచాలు, అవినీతి, సిఫార్సులు లేకుండా.. కేవలం అర్హత ఒక్కటే ప్రామాణికంగా.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పూర్తి సంతృప్తస్థాయిలో సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా? సుపరిపాలనకు ఇంతకన్నా గీటురాయి ఏముంటుంది?

పేదవాడికి ఇంగ్లీష్ మీడియం చదువులు

కార్పొరేట్ స్కూళ్లు, శ్రీమంతులకే సాధ్యమయ్యే ఇంగ్లీష్ మీడియం చదువులు, డిజిటల్ ఎడ్యుకేషన్ మన ప్రభుత్వ బడుల్లో చదివే పేద పిల్లలకు ఉచితంగా అందుతున్నాయి. బైజూస్ యాప్.. ట్యాబ్‌లు.. క్లాస్‌రూముల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్.. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు.. దీన్ని దూరదృష్టికాక మరేమందాం?

కార్పొరేట్ స్కూళ్లలా ప్రభుత్వ బడులు

ప్రభుత్వ బడుల రూపురేఖలే మారిపోయి కార్పొరేట్ స్కూళ్లను తలదన్నేలా తయారయ్యాయి. ప్రతి బడికీ అందమైన భవనాలు, ఫర్నిచర్, ఫ్యాన్లు, లైట్లు, తాగునీరు, టాయిలెట్లు సమకూరాయి. పిల్లలు బడికి ఉత్సాహంగా వెళ్లే వాతావరణం ఏర్పడింది. విద్యపై పెట్టుబడి.. 'విజన్' కాదా?

వైద్యరంగంలో సువర్ణాధ్యాయం

రూ.16వేల కోట్లతో నాడు-నేడు.. ప్రతిస్థాయిలోనూ మౌలిక వసతుల అభివృద్ధి.. పేదవాడికి ఉచిత కార్పొరేట్ వైద్యం అందించే ఆరోగ్యశ్రీ.. ప్రజలకు వైద్యం చేరువ చేస్తూ విలేజ్ క్లినిక్స్, అర్బన్ క్లినిక్స్.. ఇలా వైద్యం దూరమూ, భారమూ కాకుండా గతంలో ఏ పాలకుడైనా చేశాడా?

17 కొత్త మెడికల్ కాలేజీలు

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ రాష్ట్రంలో ఉన్నవి 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలే. ఈ నాలుగేళ్లలోనే రూ. 8,480 కోట్ల వ్యయంతో ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం. ఈ ఏడాది 5 కాలేజీల్లో ప్రవేశాలూ మొదలు. కొత్తగా 2,500కుపైగా ఎంబీబీఎస్ సీట్లు. ఇది కదా 'విజన్' అంటే!

ఫ్యామిలీ డాక్టర్

పేదవాడు డాక్టరు దగ్గరకు వెళ్లడం కాదు.. డాక్టర్లే ప్రతి పల్లెకూ వెళ్లి ఉచితంగా మందులు అందిస్తున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలను చేయిపట్టి నడిపిస్తున్న ప్రభుత్వమిది. శ్రీమంతులకే పరిమితమైన ఫ్యామిలీ డాక్టర్‌ను పల్లెల్లోకి తేవడం మనసున్న పాలకుడే చేయగలడు కదా!

వ్యవసాయం పండుగైంది

అన్నదాతను చేయిపట్టి నడిపించే ఆర్బీకేలు.. ఉచిత విద్యుత్, రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం, ఉచిత పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ... ఇలా నాలుగేళ్లలోనే రైతన్నలకోసం రూ. 1,71,000 కోట్ల వ్యయం... అన్నదాతను ఇంతలా పట్టించుకున్న ప్రభుత్వాన్ని గతంలో చూశామా?

31 లక్షల ఇళ్ల పట్టాలు

స్వతంత్ర భారత చరిత్రలో. ఒకేసారి 31 లక్షల ఇళ్ల పట్టాలిచ్చి అక్కచెల్లెమ్మల సొంతింటి కలను తీర్చడమే కాకుండా.. లక్షాధికారులను చేసి మహిళా సాధికారత కూడా సాకారం చేయడం.. గతంలో జరిగిందా? పేదలపట్ల ఇంత మమకారం చూపే ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడైనా చూశామా?

4 పోర్టులు.. 10 ఫిషింగ్ హార్బర్లు

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో 6 పోర్టులు కడితే అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలోనే కొత్తగా 4 పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణానికి శ్రీకారం. పోర్టు ఆధారిత పరిశ్రమలు, తద్వారా మన పిల్లలకు ఇక్కడే ఉద్యోగ ఉపాధి అవకాశాలు. ఇది కదా అభివృద్ధి అంటే!

పేదవాడికి భూహక్కు, సామాన్యుడి భూమికి రక్ష

వందేళ్ల తరవాత రాష్ట్రంలో సమగ్ర భూసర్వే... భూవివాదాలకు చరమగీతం! 37.53 లక్షల ఎకరాల అసైన్డ్ భూములపై 20.49 లక్షల మందికి.. 2 లక్షలకుపైగా చుక్కల భూములపై 1.06 లక్షల మందికి... 47వేల ఎకరాల వ్యవసాయ అసైన్‌మెంట్ భూములపై 43,783 మందికి యాజమాన్య హక్కులు

90 లక్షలకుపైగా సర్టిఫికెట్లు

ఆదాయ, కుల, జనన, మరణ లాంటి వివిధ ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజలెవ్వరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా.. ప్రతి ఇంటికే వెళ్లి అడిగిమరీ.. 90 లక్షలకుపైగా సర్టిఫికెట్లను నేరుగా వారి ఇళ్లకే వెళ్లి వాళ్ల చేతుల్లోనే పెట్టడాన్ని సుపరిపాలన కాక మరేమంటారు?

మహిళా సాధికారత సాకారం

అక్కచెల్లెమ్మలకు డిప్యూటీ సీఎం, హోం లాంటి కీలక మంత్రి పదవులు.. వార్డు మెంబర్ నుంచి మేయర్ల వరకు మహిళలకే 50 శాతం పదవులు.. ప్రతి సంక్షేమ పథకం లబ్ధి అక్కచెల్లెమ్మల ఖాతాల్లోనే.. వైయస్ఆర్ ఆసరా, చేయూత వంటి వాటి ద్వారా స్వయం ఉపాధి మార్గాలు.. మహిళా సాధికారతకు ఇదే కదా నిదర్శనం!



ఉద్యోగ విప్లవం

2019 వరకు రాష్ట్రంలో 3.95 లక్షల ప్రభుత్వ ఉద్యోగులుంటే ఈ నాలుగేళ్లలోనే 2 లక్షలకుపైగా కొత్త ఉద్యోగాలొచ్చాయి. ఆర్టీసీ వాళ్లు ప్రభుత్వ ఉద్యోగులయ్యారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కూడా కలుపుకొంటే లక్షలాది కొత్త ఉద్యోగాలు వచ్చాయి. ఇది కదా ఉద్యోగ విప్లవం!

సామాజిక న్యాయ విప్లవం

నా బీసీ నా ఎస్సీ నా ఎస్టీ నా మైనార్టీ అని.. బడుగు, బలహీన వర్గాలను అక్కున చేర్చుకుని రాజకీయ పదవుల్లో సింహభాగం కేటాయించడం.. డీబీటీ, నాన్ డీబీటీ ఆర్థిక లబ్ధిలోనూ అధికశాతం ఇచ్చి వారి కాళ్ల పై వారిని నిలబెట్టడం.. ఇది కదా డా. బీఆర్ అంబేద్కర్, జ్యోతీరావ్ పూలే, బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాల సాధన!

నాయకుడు.. పాలకుడు

'మీ కుటుంబానికి మంచి జరిగితేనే నాకు ఓటు వేయండి' అని బహిరంగ సభల్లో ప్రజలందరికీ ధీమాగా, సవినయంగా చెప్పి, ఆశీర్వాదం కోరిన జగనన్న లాంటి నాయకుణ్ని, పాలకుణ్ని గతంలో ఎన్నడైనా చూశామా? ఇది ఆయన నిజాయితీకీ, సమర్థ పాలనకు నిదర్శనం కాదా?

పేదలు గెలిచే వరకు...
వారి జీవితాలు
బాగుపడేవరకు,
ఈ యుద్ధం
కొనసాగుతుంది

రాష్ట్ర ప్రగతికి ప్రశంసలు

మహిళా సాధికారత మరియు మహిళా సంక్షేమానికి ఏపీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను **నోబెల్ గ్రహీత డుఫ్లో** కొనియాడారు

ఐక్యరాజ్య సమితి ఛాంపియన్ అవార్డుకు **రైతు భరోసా కేంద్రాలను** నామినేట్ చేసిన కేంద్ర ప్రభుత్వం. గ్రామీణ స్థాయిలో RBKలను ఏర్పాటు చేయాలనే వినూత్న ఆలోచనను **FAO కంట్రీ డైరెక్టర్ టోమియో షిచిరి** అభినందించారు

ఏపీ గ్రామ & వార్డు సచివాలయ వ్యవస్థను ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించాలని **ప్రధాని నరేంద్ర మోడీ** అన్నారు.

ప్రతి 2,000 మంది జనాభాకు ఆరోగ్య సంరక్షణను అందించడానికి ఏపీ చేస్తున్న ప్రయత్నాన్ని **WEF హెల్త్ కేర్ చీఫ్ డా. శ్యామ్ బిషెన్** ప్రశంసించారు

పోషకాహార లోపానికి వ్యతిరేకంగా **31.88 లక్షల మంది మహిళలు** మరియు పిల్లలకు లబ్ధి చేకూర్చేలా AP ప్రభుత్వం చేపట్టిన YSR సంపూర్ణ పోషణ చొరవను **నీతి ఆయోగ్** ప్రశంసించింది

విద్యారంగంలో ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన అమ్మఒడి పథకం వల్ల అక్షరాస్యత రేటు పెరుగుతుందని **నోబెల్ గ్రహీత జాన్ బి. గూడెనఫ్** ప్రశంసించారు

SKOCH అవార్డులు (2020 & 2021): వ్యవసాయ పద్ధతుల్లో ఆంధ్రప్రదేశ్ మొదటిస్థానం కైవసం

పబ్లిక్ అఫైర్స్ ఇండెక్స్ - సమర్థవంతమైన పాలనలో ఆంధ్రప్రదేశ్‌కు 3వ స్థానం

32 లక్షల కుటుంబాలకు ఆరోగ్య బీమా పథకంతో సంరక్షణ కల్పించిన ఆరోగ్యశ్రీ పథకాన్ని **నీతి ఆయోగ్** ప్రశంసించింది

నాడు-నేడు కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకుని **14,500 స్కూళ్లను** ఆధునీకరించాలని కేంద్ర ప్రభుత్వం వాటి అమలుకు శ్రీకారం చుట్టింది

విద్య, ఆరోగ్యం మరియు సామాజిక రంగ పెట్టుబడులలో AP యొక్క పురోగతిని **ప్రపంచ బ్యాంక్** ప్రశంసించింది

కోవిడ్-19కి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రపంచం మొత్తం నేర్చుకోవాలని **UK మాజీ డిప్యూటీ హైకమిషనర్ ఆండ్రూ ఫ్లెమింగ్** అన్నారు

AP యొక్క సింగిల్-విండో క్లియరెన్స్ మరియు వ్యాపార అనుకూల వాతావరణాన్ని **క్యాడ్‌బరీ, KIA మోటార్స్** ప్రశంసించింది

పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీ ప్రభుత్వ విధానాలు బాగున్నాయని **యోకోహామా టైర్స్ CEO శ్రీ నితిన్ మంత్రి** కొనియాడారు

అంకెల్లో ఆంధ్రప్రదేశ్

రాష్ట్ర జనాభా

5.3 కోట్లు

1.6 కోట్ల కుటుంబాలు

2.7 కోట్ల పురుషులు

2.6 కోట్ల స్త్రీలు

జనాభా నివాసం

128 పట్టణాల్లో

1.6 కోట్ల జనాభా

17 వేల గ్రామాల్లో

3.7 కోట్ల జనాభా

ఉపాధి

62% వ్యవసాయ రంగంలో

14% పరిశ్రమల రంగంలో

24% సేవా రంగంలో


ఒడిశా
ఛత్తీస్‌గఢ్
మహారాష్ట్ర
తెలంగాణ
కర్ణాటక
తమిళనాడు
బంగాళాఖాతం
యానాం(పాండిచ్చేరి)
INDIA
పార్వతీపురం మన్యం
శ్రీకాకుళం
విజయనగరం
అల్లూరి సీతారామరాజు
అనకాపల్లి
విశాఖపట్నం
తూర్పు గోదావరి
కాకినాడ
ఏలూరు
ఎన్టీఆర్
పశ్చిమ గోదావరి
అంబేద్కర్ కోనసీమ
గుంటూరు
పల్నాడు
కృష్ణా
బాపట్ల
ప్రకాశం
కర్నూలు
నంద్యాల
అనంతపురం
వైయస్ఆర్ కడప
ఎస్‌పిఎస్ నెల్లూరు
శ్రీ సత్యసాయి
అన్నమయ్య
తిరుపతి
చిత్తూరు
ఆంధ్రప్రదేశ్ స్వరూపం
• 26 జిల్లాలు
• 175 అసెంబ్లీ నియోజక వర్గాలు
• 17 కార్పొరేషన్లు & 111 మున్సిపాలిటీలు
• 680 మండలాలు
• 13,054 గ్రామ పంచాయతీలు
• 17,039 గ్రామాలు
• 2,794 వార్డులు
• 15,004 సచివాలయాలు
సూచిక
రాష్ట్రం/కేంద్రపాలిత సరిహద్దు
జిల్లా సరిహద్దు
జిల్లా రాజధాని
జాతీయ రహదారి
రాష్ట్ర రహదారి
ప్రధాన రహదారి
రైలు మార్గము
జల మార్గము



మా నమ్మకం
నువ్వే జగన్